క్లుప్తంగా

దేశభక్తి పెంపొందించుకోవాలి



దేవరుప్పుల: విద్యార్థి దశ నుంచే దేశభక్తి పెంపొందించుకోవాలని వరంగల్ పదవ(టీ)బెటాలియన్ కమాండెంట్ ఆఫీసర్ సెంథిల్ రామదురై సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో ఎన్‌సీసీ విద్యార్థులతో ఆయన ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి భవిష్యత్‌లో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసు రాజు, ఎన్‌సీసీ మాస్టర్ కృష్ణ, ఉపాధ్యాయులు మదన్‌మోహన్, మహేష్, మాధవి, అనిత, పాషా, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి



జనగామ రూరల్: వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై, కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి శ్రీవెంకట్‌రెడ్డిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ ఉద్యోగులు డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న ప్రతీక్‌పై కొంతమంది రైతుల పేర జరిపిన దాడిని ఖండిస్తూ మంగళవారం తహసీల్దార్ హుస్సేన్ ఆధ్వర్యంలో తహసీల్ ఎదుట రెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. నిరసనలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

పాలకుర్తి టౌన్: వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో కలెక్టర్, రెవిన్యూ అధికారులపై దాడికి నిరసనగా మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్‌ఐలు రాకేష్, శ్రీకాంత్, రెవిన్యూ సిబ్బంద పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ఉండాలి



జనగామ: కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి గొప్పనాయకుడిగా ఎదిగి ప్రజలకు అండగా ఉండాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి అన్నారు. డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తనయుడు, యువ నాయకుడు ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడకలను మంగళవారం డీసీసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రశాంత్‌రెడ్డి యువత, ప్రజలను కలుపుకుపోతూ కష్టపడిన ప్రతీ ఒక్కరికి గుర్తింపు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో గాదెపాక రామచంద్రం, రాజబోయిన లక్ష్మీనారాయణ, బడికె ఇందిరా కిష్టస్వామి, బొట్ల నరసింహారావు, దాసరి క్రాంతి, ఈదులకంటి వెంకట్‌రెడ్డి, మేకల సమ్మయ్య, మోటె శ్రీనివాస్, భాస్కర్, మోర్తాల ప్రభాకర్, ఆముదాల మల్లారెడ్డి, చిక్కుడు వెంకటేశ్, ఇస్మాల్, జబ్బర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత్‌రెడ్డిని కలిసిన టీపీసీసీ సభ్యుడు

ప్రశాంత్‌రెడ్డి బర్త్ డేను పురస్కరించుకుని టీపీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, దుర్గేష్, ప్రవీణ్, పర్వతాలు ఆయనను కలిసి శుభాకాంలు తెలిపారు. అలాగే ఆయనను సత్కరించి జ్ఞాపికను బహూకరించారు.

సింగపురం ఇందిర జన్మదిన వేడుకలు



స్టేషన్‌ఘన్‌పూర్/చిల్పూరు/జఫర్‌గఢ్: టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు డివిజన్‌కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సింగపురం దయాకర్, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ సింగపురం నాగయ్య, మండల అధ్యక్షుడు సింగపురం రాజయ్య, నాయకులు పాల్గొన్నారు. కాగా, ఇందిర జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి వర్గానికి చెందిన నాయకులు పాల్గొనకపోవడం చర్చనీయాంశంగా మారింది. అలాగే చిల్పూరు గుట్టవద్ద, జఫర్‌గఢ్‌లో సింగపురం ఇందిర జన్మదిన వేడుకలను నాయకులు నిర్వహించారు. యాదవరెడ్డి, తీగల మహేందర్, గాలి రాజు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన ఉండాలి



జనగామ రూరల్: మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్



తరిగొప్పుల: అవగాహన కల్పిస్తున్న సీఐ అబ్బయ్య

జనగామ రూరల్: రాజ్యాంగంలో రూపొందించిన హక్కులపై విద్యార్థులకు అవగాహన ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. మంగళవారం జనగామలోని ధర్మకంచ పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వివక్షత, బాల్య వివాహాలు, ర్యాగింగ్‌పై అవగాహన ఉండాలన్నారు. మహిళలు కష్టపడి చదువుకోవాలన్నారు. బాల్య వివాహాలు జరిగితే జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎంఈఓ రాజేంద్రర్, టి. శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవగాహన..

తరిగొప్పుల: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, మంచి నడవడికతో మెలుగుతూ ఎలాంటి తప్పులు చేయకుండా చదువు కొనసాగించాలని సీఐ అబ్బయ్య సూచించారు. బాలికా, శిశు సాధికారత క్లబ్ అవగాహన కార్యక్రమం మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. షీ టీమ్స్ ఆవశ్యకత, డయల్ 100 వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి, హెచ్‌ఎం బానోత్ రవీందర్, ఏఎస్సై కాసర్ల రాజయ్య, సిబ్బంది బాలోజీ, సురేష్, ఉపాధ్యాయులు అనిత, మహ్మద్ యూసఫ్ పాషా, తాటిపల్లి పద్మ, ఆవుల అమర్నాథ్, శ్రీనివాస్, కవిత, కరాటే మాస్టర్లు కొయ్యడ రవి, విక్రాంత్, బాబు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

పాలకుర్తి టౌన్: సమాజంలో సాంకేతిక వినియోగం పెరిగే కొద్ది సైబర నేరాలు వేగంగా పెరుగుతున్నాయని విద్యార్థులు సోషల్‌మిడియా,సైబర్ నేరాలపై అప్రమతంగా ఉండాలని సీఐ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు సోషల్ మిడియా, సైబర్ నేరాలపై బాలికలకు అవగాహన కల్పించారు. ఎంఈఓ పోతుగంటి నర్సయ్య,ఎస్సై దూలం పవన్‌కుమార్, ఎస్ఓ,నవీన్, ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం

జనగామ రూరల్: డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా యువతకు అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక సారథి కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమని లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు అన్నారు. మంగళవారం సైబర్ నేరాలు, మత్తుపదార్థాలపై స్థానిక ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గట్ట గల్ల సంజీవ, రత్నం, గణేష్, శంకర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై మృతురాలి బంధువుల రాస్తారోకో

● న్యాయం చేయాలని డిమాండ్

లింగాలఘణపురం: హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శివరాత్రి రాములమ్మ (53) బంధువులు, కుటుంబ సభ్యులు మంగళవారం రాస్తారోకో చేశారు. నెల్లుట్ల వడ్డెర కాలనీకి చెందిన రాములమ్మ వ్యవసాయ బావి వద్దకు వెళ్తుండగా నెల్లుట్ల–యశ్వంతాపూర్ రోడ్డులో వెనుక నుంచి కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో రాములమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం పోస్టుమార్టం అనంతరం శవాన్ని నెల్లుట్ల బైపాస్ వద్ద రోడ్డుకు అడ్డంగా వేసి న్యాయం చేయాలని రాస్తారోకో చేపట్టారు. డ్రైవర్‌ను అరెస్టు చేయడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సుమారు అరగంట సేపు జరిగిన రాస్తారోకోతో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో సర్వీసు రోడ్డుపై నుంచి వాహనాలను మళ్లించారు.



మృతురాలి బంధువులకు నచ్చచెబుతున్న ఏసీపీ భీమ్‌శర్మ

స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ బీమ్‌శర్మ మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూస్తామని, డ్రైవర్‌ను త్వరలో అరెస్టు చేస్తామని చెప్పడంతో రాస్తారోకో విరమించారు. జనగామ ఏసీపీ పార్థసారథి, స్థానిక ఎస్సై శ్రావణ్‌కుమార్, పోలీసు సిబ్బంది శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

టీటీడీ డైరెక్టర్‌ను కలిసిన అడ్‌హక్ కమిటీ సభ్యుడు



జనగామ: తిరుమల తిరుపతి దేవస్థాన డైరెక్టర్‌గా నియమితులైన నన్నూరి నర్సిరెడ్డిని టీడీపీ భువనగిరి పార్లమెంట్ అడ్‌హక్ కమిటీ సభ్యుడు కొత్తపల్లి సమ్మయ్య మంగళవారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. తెలంగాణ నుంచి అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు.

రైతుల వివరాలను ఆన్‌లైన్ చేయాలి



బచ్చన్నపేట: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించిన ధాన్యం వివరాలను ఆయా కేంద్రాల ఇన్‌చార్జ్‌లు వెంటనే ఆన్‌లైన్ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాల ట్యాబ్ కీపర్లు, ఏఈఓలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లు పంపిన ట్రక్‌షీట్లను ఆన్‌లైన్ చేస్తే సివిల్ సప్లై అధికారులు నేరుగా రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ చేస్తారని తెలిపారు. పలు గ్రామాల ధాన్యం ట్రక్ షీట్లను ఆయన పరిశీలించారు. సమావేశంలో తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ మల్లికార్జున్, మండల వ్యవసాయ అధికారి విద్యాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనుగోళ్లలో జాప్యం చేయొద్దు

స్టేషన్‌ఘన్‌పూర్: ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయొద్దని తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని విశ్వనాథపురం గ్రామంలో ఓడీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్‌లో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం రైతులు, సెంటర్ ఇంచార్జీతో మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సతీష్, సెంటర్ ఇంఛార్జీ ఐత సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

తూకంలో మోసం చేస్తే తెలియజేయండి

చిల్పూరు: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకంలో మోసం చేస్తే తనకు తెలియజేయాలే తప్ప గొడవలు పడవద్దని ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ రైతులకు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎస్సై పరిశీలించి రైతులకు, కేంద్రం నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, జీడి ఆనందం, అశోక్‌పాల్, చొక్కయ్య తదితరులు ఉన్నారు.

జిల్లా కేంద్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయండి



జనగామ రూరల్: మాట్లాడుతున్న ఎండీ అబ్బాస్

జనగామ రూరల్: జిల్లా కేంద్రంలో పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం రాత్రి పట్టణంలోని నెహ్రూ పార్క్ సెంటర్‌లో పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో నిరుద్యోగ యువత ఉపాధి లేక రోజూ హైదరాబాద్‌కు వెళ్లి కూలి పనిచేసి తిరిగి వస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో పాలకులు జిల్లా కేంద్రంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి మోకు కనుకరెడ్డి, అహల్య, రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, బూడిద గోపి, సుంచు విజేందర్, ఎండీ దస్తగిరి, కళ్యాణ లింగం, పందిళ్ల కళ్యాణి, మంగ బీరయ్య, బాల్నె వెంకట మల్లయ్య, పల్లెర్ల లలిత, బొట్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

'రైతుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం'

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. మండలంలోని రంగరాయగూడెం గ్రామంలో సీపీఎం మండల 8వ మహాసభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కనకారెడ్డి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. పత్తిరైతులకు అనుకూలంగా సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పేదలపక్షపాతిగా సీపీఎం అహర్నిశలు ఉద్యమిస్తుందని, ప్రజలు పార్టీకి అండగా ఉండాలన్నారు. ఈ సభలో మండల కార్యదర్శి మునిగెల రమేశ్, నాయకులు కుర్ర ఉప్పలయ్య, కొడెపాక యాకయ్య, భాస్కర్, నెలమంచ వెంకట్‌రెడ్డి, దైద రాములమ్మతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

లింగాలఘణపురం: మండలంలోని కళ్లెంలో నాబార్డ్ సహకారంలో ఏర్పాటు చేసిన ఆదర్శ ఏనె బావి రైతు సొసైటీకి మంగళవారం మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి రూ.10వేల సాయం అందజేశారు. సొసైటీ కార్యాలయంలో ఫర్నీచర్ లేదని సొసైటీ అధ్యక్షుడు పరకాల కృష్ణ కోరగా వెంటనే స్పందించారు. సేంద్రియ పంటలు పండించడంలో రైతులకు అవగాహన కల్పించాలని, తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. శివకుమార్, నాగేందర్, మూర్తి, మోహన్, రాంరెడి ఉన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న వంశీధర్‌రెడ్డి

మాదాపురంలో..

దేవరుప్పుల: మాదాపురంలో ఇటీవల మృతి చెందిన హెల్త్ అసిస్టెంట్ ఇస్తారి రాజశేఖర్ కుటుంబానికి మండల వైద్యాధికారి పూజ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ బృందం రూ.16 వేల సాయం అందించారు. డాక్టర్ మనోజ్‌కుమార్, సిబ్బంది రామకృష్ణ, దయామణి, భాను తదితరులు ఉన్నారు.

వివాహానికి..

బచ్చన్నపేట: పడమటికేశ్వాపూర్ గ్రామంలో రావుల అశ్విని వివాహానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పంపిన రూ.25వేలను రా రైస్ మిల్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చల్ల శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా అశ్విని కుటుంబసభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



బచ్చన్నపేట: సాయం అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

కలెక్టర్‌ను కలిసిన టోల్‌ప్లాజా యూనియన్

రఘునాథపల్లి: మండలంలోని కోమల్ల టోల్‌ప్లాజా నూతన యూనియన్.. జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్‌ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసింది. యూనియన్ గౌరవ అధ్యక్షుడు వై.కుమార్‌గౌడ్‌తో కలిసి కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా టోల్ ప్లాజా సిబ్బంది తమ సమస్యలు కలెక్టర్‌కు విన్నవించారు. తమ సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. మహమ్మద్ సమీర్‌అలీ, తాళ్లపల్లి పృథ్వీరాజ్, గడ్డం కరుణాకర్, బండి శ్రావణ్, ఆకునూని రాజు, చాతర బోయిన నగేష్, ఉదయ్‌కుమార్ ఉన్నారు.

కుక్కల బెడదను నివారించాలి

బచ్చన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో ఊర కుక్కల దాడులు ఎక్కువయ్యాయని, వాటి బెడదను నివారించాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు అమ్మరాజు నర్సింహులు కోరారు. మంగళవారం లింగంపల్లి శివారు పుల్లగూడెంలో ఊర కుక్కల దాడిలో మేడబైన భిక్షపతికి చెందిన మేక పిల్లలు మృతి చెందగా బాధితుడిని పరామర్శించారు.

పార్టీ బలోపేతానికి కృషి

పాలకుర్తి టౌన్: బూత్ స్థాయి నుంచి బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామోహన్‌రెడ్డి, దుబ్బరాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ మండల సమావేశంలో వారు మాట్లాడారు. మండల అధ్యక్షుడు సంపత్, మహేందర్, పూసల శ్రీమాన్, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

వికసిత్ భారత్ నిర్మాణమే మోదీ లక్ష్యం

దేవరుప్పుల: వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మోడపెల్లి సోమన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అక్షర గార్డెన్‌లో పార్టీ మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య అధ్యక్షతన బీజేపీ సంస్థాగత పర్వం–కార్యశాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సమావేశంలో శ్రీమాన్, రాజశేఖర్, నవీన్‌రెడ్డి, నరసింహాచారి, ఉప్పల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులను ఆదుకోండి

జనగామ రూరల్: వృత్తినే ఆధారంగా చేసుకుని జీవిస్తున్న జర్నలిస్టులను ఆదుకోవాలని పాత్రికేయుడు ఎండీ జమాల్ షరీఫ్ అన్నారు. మంగళవారం ఎస్‌ఎం సయీద్, జమాల్ షరీఫ్‌లు తెలంగాణ అక్రిడేషన్ కమిటీ సభ్యుడు అమీర్ అలీ ఖాన్‌ను హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

● ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జఫర్‌గఢ్: పేదలను ఆదుకునే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం నుంచి మంజూరైన 30 కల్యాణలక్ష్మి, 34 సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీహరి మాట్లాడారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. 2024 డిసెంబర్ లోపు రైతులందరికీ రుణమాఫీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్ రావు, తహసీల్దార్ శంకరయ్య, ఎంపీడీఓ సుమన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మార్కెట్ డైరక్టర్లు అయేషాబేగం, భూక్య సురేష్, ఇల్లందుల బాబు, నాయకులు, లబ్ధిదారులు తదితరు పాల్గొన్నారు.



జఫర్‌గఢ్: చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

కాంగ్రెస్‌తోనే బడుగులకు చేయూత

నర్మెట: ఉమ్మడి మండలాలకు చెందిన గంగం వీరారెడ్డి, సుకంరి కవిత, పింగిలి రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక నేతలు రాష్ట్రనాయకుడు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వారికి మంజూరైన రూ. 60 వేలు, 25 వేలు, 15 వేల విలువగల సీఎంఎఫ్‌ఆర్ చెక్కులను అమ్మాపురంలో మంగళవారం అందజేశారు. కాగా, లబ్ధిదారులు సీఎం రేవంతరెడ్డికి, నాగపురి కిరణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పంజ్ల బాలనర్సు, బైరగోని సురేందర్, లక్ష్మయ్య, బర్రె బస్వారెడ్డి, బైరి యాదగిరి, ఇర్రి కృష్ణారెడ్డి, వలాద్రి మధుసూదన్, చెక్కిళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నర్మెట: లబ్ధిదారులతో కిరణ్‌కుమార్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు

జనగామ రూరల్: అనేక సంవత్సరాలుగా పేరుకుపోయిన విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్, పూర్వ అధ్యక్షుడు ఎ.నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కౌన్సిల్ సమావేశం పట్టణంలోని ఉమాపతి భవన్‌లో జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ–కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎస్ఎస్ రాజు , ఉపాధ్యక్షులుగా ఇమ్మడి అశోక్, వై.వజ్రయ్య, డి.శారద, యాద శ్రీనివాస్, ఏ.రాజారెడ్డి, సిహెచ్. సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎం.డీ.అంకుశావళి, కార్యదర్శులుగా యు.శ్రీహరి, కే.శ్రీరామ్, ఎం.కవిత , యం. లక్ష్మణజి, బి.వెంకన్న, పి.వెంకన్న, ఎం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్‌గా కుర్రేముల యాదగిరి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎస్.శేషగిరి రావు, జే.రాజేందర్, బి.సురేందర్, మీడియా కమిటీ కన్వీనర్‌గా ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ముమ్మరంగా కుటుంబ సమగ్ర సర్వే

జఫర్‌గఢ్/పాలకుర్తి/బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వే జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతోంది. కాగా, మంగళవారం ఎన్యూమరేటర్లు ఇంటింటా సర్వే నిర్వహించి వివరాలను రాసుకున్నారు. పలు గ్రామాల్లో సర్వేను ఉన్నతాధికారులు పరిశీలించి ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు తగిలి వరిగడ్డి దగ్ధం

రఘునాథపల్లి: ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి ఓ రైతు.. ట్రాక్టర్‌లో తరలిస్తున్న వరిగడ్డి దగ్ధమైన సంఘటన మండలంలోని వెల్ది రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. దాసన్నగూడెం గ్రామానికి చెందిన నకీర్త అనిల్ వెల్దిలో ఓ రైతు సాగు చేసిన వరిగడ్డిని మోపులు కట్టించి పొలం నుంచి ట్రాక్టర్ ద్వారా గ్రామానికి తరలిస్తున్నారు. ట్రాక్టర్ ట్రాలీలో వరి గడ్డి మోపులు ఎత్తుగా పేర్చడంతో రఘునాథపల్లి–వెల్ది ప్రధాన రహదారిలో విద్యుత్ వైర్లు తగిలి మంటలు అంటుకున్నాయి. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి హైడ్రాలిక్‌తో ట్రాక్టర్ ట్రాలీ నుంచి మంటలు వ్యాపించిన వరి గడ్డి మోపులను కిందకు జారవిడిచాడు. రహదారిపై పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న ఎస్సై దూదిమెట్ల నరేష్ ఫైరింజన్‌కు సమాచారమిచ్చి సిబ్బందితో ఘటనా స్థలికి చేరుకున్నారు. సకాలంలో ఫైరింజన్ చేరుకోవడంతో పక్కనున్న వరి పంటలకు మంటలు వ్యాపించకుండా ప్రమాదాన్ని నివారించారు. వరిగడ్డి మోపులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో రూ.10 వేల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.



మంటలు ఆర్పుతున్న ఎస్సై, సిబ్బంది

సంక్షిప్త సమాచారం

పోగొట్టుకున్న ఫోన్ల అప్పగింత



జనగామ: పట్టణంలో ఫోన్లు పోగొట్టుకున్న ముగ్గురు బాధితులకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి మంగళవారం ఎస్సై భరత్‌తో కలిసి సీఐ దామోదర్‌రెడ్డి అందజేశారు. ఎవరైనా ఫోన్లు పోగొట్టుకుంటే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

పిచ్చి మొక్కల తొలగింపు

తరిగొప్పుల: బొంతగట్టునాగారం, బొత్తలపర్రె గ్రామాల మధ్య ప్రమాదకర మలుపుల వద్ద రోడ్డుకిరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను సీఐ అబ్బయ్య ఆధ్వర్యంలో మంగళవారం డోజర్ సాయంతో తొలగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మూల మలుపుల వద్ద పిచ్చి మొక్కలు ఏపుగ పెరగడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందని తెలిపారు. ఆయన వెంట ఏఎస్సై కాసర్ల రాజయ్య ఉన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి: వాహనదారులకు ఇబ్బందిగా మారిన రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలను ఎస్సై పవన్‌కుమార్ తొలగించారు. మంగళవారం మైలారం–విస్నూరు గ్రామాల మధ్య రహదారికి ఇరువైపులా ప్రమాదకరంగా పెరిగిన మొక్కలను డోజర్ సాయంతో తొలగించారు. కార్యక్రమంలో ఎస్సై లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

యోగలింగేశ్వర ఆలయంలో పూజలు

కొడకండ్ల: మండలకేంద్రంలోని యోగలింగేశ్వర సహిత రాజరాజేశ్వరి ఆలయంలో 'గ్రామ ప్రభుత్వ సారాయి దుకాణం' చిత్ర ప్రముఖులు మంగళవారం పూజలు నిర్వహించారు. బుధవారం రంగాపురం గ్రామంలో చిత్ర షూటింగ్ ప్రారంభించనున్న నేపథ్యంలో దర్శకుడు నర్సింహాచారి, ప్రొడ్యూసర్ పరిగి స్రవంతి మాలిక్, దేవుని నరేశ్, నటీనటులు పూజ నిర్వహించగా వేదపండితుడు పాలకుర్తి సుధాకరగౌతంశర్మ ఆశీర్వదించారు.

బాలికలు ఆత్మస్థైర్యంతో ఉండాలి

లింగాలఘణపురం: బాలికలు ఆత్మస్థైర్యంతో ఉండాలని, ఏ సమస్య వచ్చినా అధైర్యపడొద్దని డాక్టర్లు సుస్మిత, హారిక అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బాలిక సాధికారిక క్లబ్ సభ్యుల మండల స్థాయి సమావేశం ఎంఈఓ విష్ణుమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్లు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు.

ఆరోగ్య సూత్రాలు పాటించాలి

దేవరుప్పుల: విద్యార్థి దశ నుంచే ఆరోగ్య సూత్రాలను పాటించాలని మండల వైద్యాధికారి పూజ సూచించారు. మంగళవారం కామారెడ్డిగూడెం హైస్కూల్‌లో హెచ్‌ఎం రాజేందర్ అధ్యక్షతన ఆరోగ్య పరిక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. డాక్టర్ వెంకటలక్ష్మి, ఏఎన్ఎం వసంత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే బంగారం షాపులో చోరీ

పాలకుర్తి టౌన్: పట్టపగలే బంగారం షాపులో వెండి వస్తువులు చోరీ అయిన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న సత్యం జ్యువెలరీ షాపులో ఆభరణాలు కొనుగోలు చేయడానికి వచ్చిన ఇద్దరు మహిళలు షాపు యాజమాని ఆభరణాలు చూపిస్తుండగా సదరు మహిళ వెండి వస్తువు తీసి తన చీరలో దాచింది. షాపు యాజమానికి అనుమానం వచ్చి సీసీ కెమెరా ఫుటేజీ చెక్ చేయగా చోరీ ఘటన బయట పడింది.

రేషన్ బియ్యం స్వాధీనం

నర్మెట: రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీసులు కేసున మోదు చేసిన సంఘటన మండలంలోని కన్నెబోయినగూడెంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై నైనాల నగేష్ తెలిపిన వివరాలు.. భువనగిరి జిల్లా రాజాపేట మండలం పుట్టగూడేనికి చెందిన గుగులోత్ రాజు కన్నెబోయినగూడెంలో లబ్ధిదారుల నుంచి నాలుగు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్రవాహనంపై తరలిస్తున్నాడు. కాగా సమాచారం అందుకున్న పోలీసులు అదుపులోకి తీసుకుని కేసునమోదు చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు తరలించారు.